

manisakshitelugudaily@gmail.com

మణి సాక్షి MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు | సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Kurnool, Chittoor, Visakhapatam, Prakasham

సంపుటి:

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

సంపుటి 03 , సంచిక : 29 , బుధవారం 14 - 10 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/, సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

హాస్టళ్లకు సరుకుల సరఫరా స్థానిక వెండర్లకే ఇవ్వాలి: హరీశ్ రావు

హాస్టళ్ల సరకుల సరఫరాకు పీఎంయూ టెండర్లు రద్దు చేయాలని హరీశ్‌రావు డిమాండ్

స్థానిక వెండర్ల ద్వారానే డీపీసీ పద్ధతిలో సరకులు అందించాలని సూచన

దీనివల్ల చిరు వ్యాపారులకు మేలు, విద్యార్థులకు నాణ్యత అందుతుందని వెల్లడి

కమీషన్ల కోసం బ్లాక్‌లిస్ట్ సంస్థకు టెండర్ ఇచ్చారని తీవ్ర ఆరోపణ

పాత విధానం తేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక



రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు సరకుల సరఫరా చేసే విధానంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సరకుల సరఫరా కోసం నూతనంగా ప్రవేశపెట్టిన పీఎంయూ (ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్) టెండర్లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధానం స్థానిక చిరు వ్యాపారుల ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆరోపించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, గతంలో మాదిరిగానే పాఠశాలను ఒక యూనిట్‌గా పరిగణించి, డీపీసీ (జిల్లా కొనుగోలు కమిటీ) ద్వారా స్థానిక వ్యాపారులకే సరఫరా బాధ్యతలు అప్పగించాలని స్పష్టం చేశారు. అప్పుడే చిరు వ్యాపారులకు భరోసా ఉంటుందని, విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందుతాయని పేర్కొన్నారు. స్థానిక వ్యాపారులకు అవకాశం ఇవ్వకుండా ఒకే సంస్థకు టెండర్లు అప్పగించడం వెనుక భారీగా కమీషన్ల ప్రయోజనాలు ఉన్నాయని ఆయన విమర్శించారు.“కేవలం కమీషన్ల కోసం కక్కుర్తిపడి, ఇప్పటికే బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న ఒక సంస్థకు టెండర్లు కట్టబెట్టడం అత్యంత దుర్మార్గమైన చర్య” అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకుని పాత విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోని పక్షంలో, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



20 ఏళ్ల పోరాటానికి ఫలితం.. ఉపాధి హామీ ఎఫ్‌టీఈ ఉద్యోగులకు దసరా కానుక..

ఉపాధి హామీ పథకం ఎఫ్‌టీఈ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక అందించింది. 3,800 మంది ఉద్యోగులకు గ్రాట్యుటీ మంజూరు చేస్తూ జీవో జారీ చేసింది. మంత్రి సీతక్క చొరవతో 20 ఏళ్ల పోరాటానికి ఫలితం దక్కింది.

హైదరాబాద్, అక్టోబర్ 13: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎఫ్‌టీఈ ఉద్యోగులకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం దసరా కానుక అందించింది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న గ్రాట్యుటీ సమస్యకు పరిష్కారం చూపుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు 3,800 మంది ఉద్యోగులకు గ్రాట్యుటీ ప్రయోజనం కల్పిస్తూ జీవో జారీ చేసింది. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో దాదాపు 20 ఏళ్లుగా ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కిందని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సర్వీసు, రిటైర్మెంట్‌కు సంబంధించిన నిబంధనల ప్రకారం కనీసం రూ. 4 లక్షల గ్రాట్యుటీతో పాటు, పదేళ్ల సర్వీసు పూర్తిచేసే ఉద్యోగులకు రూ. 10 లక్షల వరకు ప్రయోజనం లభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగులకు రిటైర్మెంట్ సమయంలో ఆర్థిక భరోసా లభించనుంది. తమ సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన మంత్రి సీతక్కకు ఎఫ్‌టీఈ ఉద్యోగుల సంఘం కృతజ్ఞతలు తెలిపింది. అలాగే గ్రాట్యుటీ మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమ డిమాండ్ నెరవేరడం పట్ల ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి

ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?: కాంగ్రెస్‌పై కిషన్ రెడ్డి ఆగ్రహం



ప్రజాస్వామ్య హక్కులపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందన్న కిషన్ రెడ్డి

ఢిల్లీలో కాంగ్రెస్ నిరసనలను అడ్డుకోవడం లేదన్న కేంద్ర మంత్రి

తెలంగాణలో బీజేపీ నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని ఆరోపణ



అధికారం అజమాయిషీకి కాదు.. ప్రజలకు సాధికారత కల్పించాలి: మోదీ

బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరంలో ప్రధాని మోదీ టెక్నాలజీ, డేటా, నాలెడ్జ్‌ను కోట్లాది మందికి అవకాశాలు కల్పించేలా ఉపయోగించాలని పిలుపునిచ్చారు. భారత్ జీడీపీ వృద్ధి 7.8 శాతంగా నమోదైందని, పునరుత్పాదక ఇంధన సామర్థ్యం 300 గిగావాట్లకు చేరిందని తెలిపారు.

ఇంటర్నెట్ డెస్క్: టెక్నాలజీ, డేటా, నాలెడ్జ్, ఇన్నోవేషన్ అనేవి నేటి ప్రపంచంలో అత్యంత కీలక శక్తులని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వాటిని కొందరి ప్రయోజనాలకే పరిమితం చేయకుండా.. కోట్లాది మందికి కొత్త అవకాశాలు కల్పించేందుకు ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో మాట్లాడిన ఆయన.. పోటీకి బదులుగా సహకారం, నియంత్రణకు బదులుగా సాధికారత లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ.. భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం బలమైన పునాదులపై నిలిచి ఉందని ఈ సందర్భగా మోదీ ప్రస్తావించారు. దీంతో 2026-27 ఆర్థిక ఏడాది తొలి త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 7.8 శాతంగా నమోదైందని పేర్కొన్నారు. హరిత ఇంధన రంగంలోనూ భారత్ గణనీయమైన వృద్ధిని సాధించిందన్నారు. 2014లో దేశ పునరుత్పాదక ఇంధన సామర్థ్యం సుమారు 75 గిగావాట్లుగా ఉండగా.. ప్రస్తుతం అది 300 గిగావాట్లకు ఎగబాకిందని చెప్పుకొచ్చారు. దీంతో స్వచ్ఛ ఇంధన రంగం కొత్త ఆర్థిక అవకాశాలకు మార్గం సుగమం చేస్తోందని తెలిపారు మోదీ.

ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు

భారత్ ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు లాంటిదని అభివర్ణించిన మోదీ.. దేశంలో 100కు పైగా భాషలు, సుమారు 80 వేల వార్తాపత్రికలు, ప్రచురణలు, వెయ్యికి పైగా శాటిలైట్ టీవీ ఛానళ్లు ఉన్నాయని తెలిపారు. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా అకౌంట్లలోనూ 50 కోట్ల మందికి భారతీయులు చురుగ్గా ఉంటున్నారని వివరించారు. వ్యక్తుల భిన్నాభిప్రాయాలను బహిరంగంగా చర్చించుకునేందుకు డిజిటల్ టెక్నాలజీ ఎంతగానో

రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కుంటున్నారు: సబితా ఇంద్రారెడ్డి



తెలంగాణలో రైతులకు ప్రభుత్వం భరోసా ఇవ్వడం లేదంటూ ప్రభుత్వంపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులను పంటలు వేసుకోవద్దని అంటున్నారని మండిపడ్డారు.

హైదరాబాద్, అక్టోబర్ 13: తెలంగాణలో రైతులకు ప్రభుత్వం భరోసా ఇవ్వడం లేదంటూ ప్రభుత్వంపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులను పంటలు వేసుకోవద్దని అంటున్నారని మండిపడ్డారు. రైతులకు కరెంటు, సాగు నీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. తాగు నీరు ఇచ్చే పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మెట్రో టెండర్లను రద్దు చేసిందన్నారు. కొత్తగా బుల్లెట్ ట్రైన్లు తీసుకువస్తామని అంటున్నారని.. బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ ఖరారు కాలేదని కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ చెప్పారని

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

హాస్టళ్లకు సరుకుల సరఫరా స్థానిక వెండర్లకే ఇవ్వాలి: హరీశ్ రావు

హాస్టళ్ల సరకుల సరఫరాకు పీఎంయూ టెండర్లు రద్దు చేయాలని హరీశ్‌రావు డిమాండ్ స్థానిక వెండర్ల ద్వారానే డీపీసీ పద్ధతిలో సరకులు అందించాలని సూచన దీనివల్ల చిరు వ్యాపారులకు మేలు, విద్యార్థులకు నాణ్యత అందుతుందని వెల్లడి

కమీషన్ల కోసం బ్లాక్‌లిస్ట్ సంస్థకు టెండర్ ఇచ్చారని తీవ్ర ఆరోపణ పాత విధానం తేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు సరకుల సరఫరా చేసే విధానంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సరకుల సరఫరా కోసం నూతనంగా ప్రవేశపెట్టిన పీఎంయూ (ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్) టెండర్లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధానం స్థానిక చిరు వ్యాపారుల ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆరోపించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, గతంలో మాదిరిగానే పాఠశాలను ఒక యూనిట్‌గా పరిగణించి, డీపీసీ (జిల్లా కొనుగోలు కమిటీ) ద్వారా స్థానిక వ్యాపారులకే సరఫరా బాధ్యతలు అప్పగించాలని స్పష్టం చేశారు. అప్పుడే చిరు వ్యాపారులకు భరోసా ఉంటుందని, విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందుతాయని పేర్కొన్నారు. స్థానిక వ్యాపారులకు అవకాశం ఇవ్వకుండా ఒకే సంస్థకు టెండర్లు అప్పగించడం వెనుక భారీగా కమీషన్ల ప్రయోజనాలు ఉన్నాయని ఆయన విమర్శించారు.“కేవలం కమీషన్ల కోసం కక్కుర్తిపడి, ఇప్పటికే బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న ఒక సంస్థకు టెండర్లు కట్టబెట్టడం అత్యంత దుర్మార్గమైన చర్య” అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకుని పాత విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోని పక్షంలో, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

20 ఏళ్ల పోరాటానికి ఫలితం.. ఉపాధి హామీ ఎఫ్‌టీఈ ఉద్యోగులకు దసరా కానుక..

ఉపాధి హామీ పథకం ఎఫ్‌టీఈ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక అందించింది. 3,800 మంది ఉద్యోగులకు గ్రాట్యుటీ మంజూరు చేస్తూ జీవో జారీ చేసింది. మంత్రి సీతక్క చొరవతో 20 ఏళ్ల పోరాటానికి ఫలితం దక్కింది.హైదరాబాద్, అక్టోబర్ 13: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎఫ్‌టీఈ ఉద్యోగులకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం దసరా కానుక అందించింది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న గ్రాట్యుటీ సమస్యకు పరిష్కారం చూపుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు 3,800 మంది ఉద్యోగులకు గ్రాట్యుటీ ప్రయోజనం కల్పిస్తూ జీవో జారీ చేసింది. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో దాదాపు 20 ఏళ్లుగా ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కిందని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

ఉద్యోగుల సర్వీసు, రిటైర్మెంట్‌కు సంబంధించిన నిబంధనల ప్రకారం కనీసం రూ.4 లక్షల గ్రాట్యుటీతో పాటు, పదేళ్ల సర్వీసు పూర్తిచేసే ఉద్యోగులకు రూ.10 లక్షల వరకు ప్రయోజనం లభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగులకు రిటైర్మెంట్ సమయంలో ఆర్థిక భరోసా లభించనుంది. తమ సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన మంత్రి సీతక్కకు ఎఫ్‌టీఈ ఉద్యోగుల సంఘం కృతజ్ఞతలు తెలిపింది. అలాగే గ్రాట్యుటీ మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమ డిమాండ్ నెరవేరడం పట్ల ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఉద్యోగుల హక్కులు, ఆత్మగౌరవానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యలకు దశలవారీగా పరిష్కారం చూపుతున్నామని పేర్కొన్నారు. కష్టపడి పనిచేసిన ఉద్యోగులు పదవీ విరమణ తర్వాత ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. దీర్ఘకాలం సేవలందించిన ఉద్యోగులకు జీవిత చరమాంకంలో ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని వెల్లడించారు.

ఈ నేపథ్యంలో గ్రాట్యుటీ మంజూరు నిర్ణయం ఎఫ్‌టీఈ ఉద్యోగులకు ఎంతో ఊరటనివ్వనుంది. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తమ 20 ఏళ్ల పోరాటానికి గుర్తింపుగా నిలుస్తుందని ఉద్యోగ సంఘం ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. తమ న్యాయమైన డిమాండ్‌ను గుర్తించి అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్కకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం ఉద్యోగుల్లో భరోసాను పెంచడంతో పాటు, భవిష్యత్తులో తమ కుటుంబాల ఆర్థిక భద్రతకు తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?: కాంగ్రెస్‌పై కిషన్ రెడ్డి ఆగ్రహం

ప్రజాస్వామ్య హక్కులపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందన్న కిషన్ రెడ్డి.ఢిల్లీలో కాంగ్రెస్ నిరసనలను అడ్డుకోవడం లేదన్న కేంద్ర మంత్రి తెలంగాణలో బీజేపీ నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని ఆరోపణప్రజాస్వామ్య హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు స్వేచ్ఛగా నిరసనలు చేస్తుంటే అనుమతిస్తున్నామని, కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం బీజేపీ నేతల నిరసనలను ఉక్కుపాదంతో అణచివేస్తున్నారని ఆయన ఆరోపించారు.తెలంగాణలో రైతుల సమస్యలు, పోలీసు నియామకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వంటి ప్రజా సమస్యలపై నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో సహా పలువురు నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రధాని మోదీని, ఎన్నికల సంఘాన్ని, న్యాయవ్యవస్థను, సైన్యాన్ని విమర్శిస్తున్నా ఆయన హక్కులను కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ అడ్డుకోలేదని స్పష్టం చేశారు.ఢిల్లీలో కాంగ్రెస్ నేతలకు ఉన్న ప్రజాస్వామ్య హక్కులు... తెలంగాణలోని బీజేపీ నేతలకు ఎందుకు ఉండవు? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుంటే సరిపోదని, అధికారంలో ఉన్నప్పుడు దానిని ఆచరించాలని హితవు పలికారు. 1975లో ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష నేతలను జైళ్లలో పెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దని ఆయన గుర్తుచేశారు.

రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కుంటున్నారు: సబితా ఇంద్రారెడ్డి

తెలంగాణలో రైతులకు ప్రభుత్వం భరోసా ఇవ్వడం లేదంటూ ప్రభుత్వంపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులను పంటలు వేసుకోవద్దని అంటున్నారని మండిపడ్డారు.

హైదరాబాద్, అక్టోబర్ 13: తెలంగాణలో రైతులకు ప్రభుత్వం భరోసా ఇవ్వడం లేదంటూ ప్రభుత్వంపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులను పంటలు వేసుకోవద్దని అంటున్నారని మండిపడ్డారు. రైతులకు కరెంటు, సాగు నీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. తాగు నీరు ఇచ్చే పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మెట్రో టెండర్లను రద్దు చేసిందన్నారు. కొత్తగా బుల్లెట్ ట్రైన్లు తీసుకువస్తామని అంటున్నారని.. బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ ఖరారు కాలేదని కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ చెప్పారని తెలిపారు.అలైన్‌మెంట్ ఖరారు కాకుండా భూ సేకరణ చేస్తే చట్టవిరుద్ధమని కేంద్ర మంత్రి చెప్పారని సబిత తెలిపారు. ఏ ఉద్దేశంతో బహదూర్‌గూడ భూములను తీసుకున్నారని ప్రశ్నించారు. రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు. కొండగల్ నియోజకవర్గంలో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఓట్లు వేసిన నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నలుమూలలా వేల ఎకరాల భూములు తీసుకుంటున్నారని మాజీ మంత్రి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి భూదాహం ఎందుకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కొత్వాల్ గూడ నుంచి కొడంగల్‌కు కొత్త రోడ్డు ఎందుకు వేస్తున్నారని నిలదీశారు. భూములు అమ్మి పాలన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారని విమర్శించారు. నాదర్ గుల్ భూములు ప్రభుత్వ భూములని.. కానీ వాటిని ప్రైవేటు వాళ్లు వచ్చి ఆక్రమిస్తున్నారన్నారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సబితా ఇంద్రారెడ్డి హితవుపలికారు.

అధికారం అజమాయిషీకి కాదు.. ప్రజలకు సాధికారత కల్పించాలి: మోదీ

బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరంలో ప్రధాని మోదీ టెక్నాలజీ, డేటా, నాలెడ్జ్‌ను కోట్లాది మందికి అవకాశాలు కల్పించేలా ఉపయోగించాలని పిలుపునిచ్చారు. భారత్ జీడీపీ వృద్ధి 7.8 శాతంగా నమోదైందని, పునరుత్పాదక ఇంధన సామర్థ్యం 300 గిగావాట్లకు చేరిందని తెలిపారు.

ఇంటర్నెట్ డెస్క్: టెక్నాలజీ, డేటా, నాలెడ్జ్, ఇన్నోవేషన్ అనేవి నేటి ప్రపంచంలో అత్యంత కీలక శక్తులని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వాటిని కొందరి ప్రయోజనాలకే పరిమితం చేయకుండా.. కోట్లాది మందికి కొత్త అవకాశాలు కల్పించేందుకు ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో మాట్లాడిన ఆయన.. పోటీకి బదులుగా సహకారం, నియంత్రణకు బదులుగా సాధికారత లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ.. భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం బలమైన పునాదులపై నిలిచి ఉందని ఈ సందర్భగా మోదీ ప్రస్తావించారు. దీంతో 2026-27 ఆర్థిక ఏడాది తొలి త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 7.8 శాతంగా నమోదైందని పేర్కొన్నారు. హరిత ఇంధన రంగంలోనూ భారత్ గణనీయమైన వృద్ధిని సాధించిందన్నారు. 2014లో దేశ పునరుత్పాదక ఇంధన సామర్థ్యం సుమారు 75 గిగావాట్లుగా ఉండగా.. ప్రస్తుతం అది 300 గిగావాట్లకు ఎగబాకిందని చెప్పుకొచ్చారు. దీంతో స్వచ్ఛ ఇంధన రంగం కొత్త ఆర్థిక అవకాశాలకు మార్గం సుగమం చేస్తోందని తెలిపారు మోదీ.

ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లుభారత్ ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు లాంటిదని అభివర్ణించిన మోదీ.. దేశంలో 100కు పైగా భాషలు, సుమారు 80 వేల వార్తాపత్రికలు, ప్రచురణలు, వెయ్యికి పైగా శాటిలైట్ టీవీ ఛానళ్లు ఉన్నాయని తెలిపారు. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా అకౌంట్లలోనూ 50 కోట్ల మందికి భారతీయులు చురుగ్గా ఉంటున్నారని వివరించారు. వ్యక్తుల భిన్నాభిప్రాయాలను బహిరంగంగా చర్చించుకునేందుకు డిజిటల్ టెక్నాలజీ ఎంతగానో దోహదపడుతోందన్నారు.

ప్రజల సాధికారతే లక్ష్యంప్రభుత్వానికి అధికారం ఉన్నప్పటికీ.. అజమాయిషీ చెలాయించడం, ప్రజలను వ్యవస్థపై ఆధారపడేలా చేయడం దాని లక్ష్యం కాకూడదని మోదీ పేర్కొన్నారు. బదులుగా వారిని మరింత బలోపేతం చేసి, సాధికారత కల్పించి ఎదిగేలా చేయడానికి అది ఉపయోగపడాలని.. ప్రస్తుతం భారత్ అదే మార్గంలో పయనిస్తోందని తెలిపారు. ఈ క్రమంలో పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారన్న ఆయన.. ఇది ప్రపంచంలోని అనేక దేశాల జనాభా కంటే ఎక్కువ అని పేర్కొన్నారు.

ఓటములకు ఓటర్ల జాబితా కారణమా?: రాహుల్ గాంధీపై అమిత్ షా ఫైర్

సీఈసీ రాజీనామా డిమాండ్‌తో నిరసనలు చేస్తున్న రాహుల్‌పై అమిత్ షా విమర్శలు
గుజరాత్ స్థానిక ఎన్నికల ఓటమికి ఓటర్ల జాబితా సవరణ కారణమా అని ప్రశ్న
గాంధీనగర్‌లో 41 ఏళ్లుగా కాంగ్రెస్ గెలవలేదని గుర్తుచేసిన హోంమంత్రి
ప్రధాని మోదీకి ప్రజామద్దతుకు గుజరాత్ విజయమే నిదర్శనమని వ్యాఖ్య
ప్రతికూల రాజకీయాలు వీడి క్షేత్రస్థాయిలో పనిచేయాలని కాంగ్రెస్‌కు సూచన

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గుజరాత్‌లోని గాంధీనగర్ సహా ఇతర ప్రాంతాల్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కారణమా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎస్ఐఆర్ ఇటీవల వచ్చిందేనని, కానీ రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ వరుస పరాజయాలను చవిచూస్తోందని, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇటువంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

మంగళవారం ‘ఇండియా’ కూటమి నేతలు, విద్యార్థి సంఘాలతో సమావేశమైన అనంతరం రాహుల్ గాంధీ మీడియా సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, సీఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసమే తమ పోరాటమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

రాహుల్ మీడియా సమావేశం ముగిసిన వెంటనే స్పందించిన అమిత్ షా, గుజరాత్ ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. “గుజరాత్ ప్రజల మనోగతాన్ని ఈ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయి. యావత్ దేశం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెనుక కొండలా నిలబడి ఉందన్న విషయాన్ని ఈ విజయం చాటిచెప్పింది. గాంధీనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 44 స్థానాలకు గాను బీజేపీ 38 చోట్ల ఘన విజయం సాధించింది. గత ఎన్నికలతో పోలిస్తే బీజేపీ ఓటు బ్యాంకు 10 శాతం పెరిగింది. రాహుల్ గాంధీకి నేను ఒక విషయం స్పష్టం చేయాలనుకుంటున్నాను. గాంధీనగర్‌లో గత 41 ఏళ్లుగా కాంగ్రెస్ ఒక్క ఎన్నికలోనూ విజయం సాధించలేదు” అని ఆయన గుర్తుచేశారు.

‘రాహుల్ జీ, ఈ ఫలితాలకు కూడా ఓటర్ల జాబితా సవరణే కారణమని అంటారా? ప్రధాని మోదీకి, బీజేపీకి ఉన్న ప్రజాదరణను మీరు తోసిపుచ్చుతారా? మీరు తీవ్రంగా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒకప్పుడు అధికారంలో ఉన్న కీలక ప్రాంతంలో 41 ఏళ్లుగా గెలవలేకపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇటీవల పశ్చిమ బెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిల్లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది” అని అమిత్ షా ఎత్తి చూపారు.ఢిల్లీలో వివిధ పార్టీల కార్యకర్తలను, జనాలను పోగేసినంత మాత్రాన దేశ ప్రజల నమ్మకాన్ని గెలుచుకోలేరని ఆయన హితవు పలికారు. “దేశ ప్రజల వాస్తవ గొంతుక పొలాల్లో, గ్రామాల్లో, మారుమూల కొండలు, అడవులు, నదీ తీరాల్లో ఉంది. మీకు అక్కడి ప్రజలతో సంబంధాలు తెగిపోయాయి. బీహార్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు వంటి అనేక రాష్ట్రాల్లో ప్రజలు దశాబ్దాలుగా కాంగ్రెస్‌ను తిరస్కరిస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా ప్రతికూల రాజకీయాలు మానుకుని ప్రజలతో మమేకం కావాలి” అని ఆయన సూచించారు. 2029 లోక్‌సభ ఎన్నికల్లోనూ రాహుల్ గాంధీ, ఆయన మిత్రపక్షాలకు బీజేపీ–ఎన్డీయే కూటమి మరో భారీ ఓటమిని రుచి చూపిస్తుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు



కరెంట్, నీళ్లు ఇవ్వలేరు కానీ.. బుల్లెట్ ట్రైన్లు గురించి మాట్లాడుతున్నారు: సబితా ఇంద్రారెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత సబితా ఇంద్రారెడ్డి తీవ్ర విమర్శలు బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ ఖరారు కాకుండానే భూసేకరణ చట్టవిరుద్ధమని ఆరోపణ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వేల ఎకరాలు బలవంతంగా లాక్కుంటున్నారని ధ్వజంకాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నుంచి బలవంతంగా



కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత సబితా ఇంద్రారెడ్డి తీవ్ర విమర్శలు బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ ఖరారు కాకుండానే భూసేకరణ చట్టవిరుద్ధమని ఆరోపణ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వేల ఎకరాలు బలవంతంగా లాక్కుంటున్నారని ధ్వజంకాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కుంటోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సబితా ఇంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇంకా అలైన్‌మెంట్ ఖరారు చేయని బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపట్టడం పూర్తిగా చట్టవిరుద్ధమని ఆమె మండిపడ్డారు.కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటనను ప్రస్తావిస్తూ, బుల్లెట్ ట్రైన్ రూట్ మ్యాప్ ఇంకా ఖరారు కాలేదని, అలాంటప్పుడు బహదూర్‌గూడలో పోలీసుల రక్షణతో రైతుల భూములను ఎందుకు తీసుకున్నారని సబిత ప్రశ్నించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాలను ప్రభుత్వం అనవసరంగా సేకరిస్తోందని, సీఎం రేవంత్ రెడ్డికి ఇంత భూదాహం ఎందుకో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులను పంటలు వేయవద్దని సలహా ఇస్తోందని... కనీసం కరెంట్, సాగు, తాగునీరు కూడా అందించలేని దుస్థితిలో ఉందని ఆమె విమర్శించారు. మెట్రో టెండర్లు రద్దు చేసిన ప్రభుత్వం ఇప్పుడు బుల్లెట్ ట్రైన్ల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.కొత్వాల్‌గూడ నుంచి కొడంగల్‌కు కొత్త రహదారి అవసరం ఏముందని నిలదీశారు. భూములు అమ్మి పాలన చేయాలని ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. నాదర్‌గూల్‌లోని ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, భూసేకరణ ఒత్తిడితో కొడంగల్ నియోజకవర్గంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇలాంటి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఆమె హితవు పలికారు.

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

మెట్‌పల్లి ఆర్టిసి డిపో లో సిబ్బందికీ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం.....

విపత్తుల ముప్పు తగ్గింపు అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా నిర్వహణ.....

మెట్ పల్లి (మణి సాక్షి) అక్టోబర్ 14

:మెట్‌పల్లి: విపత్తుల ముప్పు తగ్గింపు అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ, జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మెట్‌పల్లి ఆర్టీసీ బస్ డిపోలో డ్రైవర్లు, కండక్టర్లు ఇతర సిబ్బందికి సీపీఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సీపీఆర్ చేయడం నేర్చుకోవాలని, అత్యవసర వైద్య పరిస్థితుల్లో ముఖ్యంగా గుండె ఆగిపోయినప్పుడు సకాలంలో సీపీఆర్ చేయడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. వైద్య సహాయం అందేలోపు సీపీఆర్ చేయడం బాధితుల ప్రాణాలను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సీపీఆర్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ, జగిత్యాల జిల్లా శాఖ





ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో వివిధ పాఠశాలలు, కళాశాలల్లో కూడా సీపీఆర్ అవగాహన శిబిరాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడే నైపుణ్యాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కోశాధికారి పూదరి నరేందర్ గౌడ్, మేనేజింగ్ కమిటీ సభ్యులు కందుకూరి కృష్ణారెడ్డి, చిట్ల రాజ మనోహర్ రెడ్డి, మచ్చ నారాయణ, తుమ్మనపల్లి సత్యనారాయణ, చిత్తారి మధుకర్, సిరిపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మెట్‌పల్లి ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ హరి కార్యక్రమంలో పాల్గొన్నారు.

గాజుల అలంకరణలో దర్శనమిచ్చిన జయ దుర్గ అమ్మవారు...

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 14:

జగిత్యాల పట్టణంలోని విద్యానగర్‌లో జయ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ జయ దుర్గ అమ్మవారు మంగళవారం మూడవరోజు గాజుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం జయ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో జయదుర్గా సేవా సమితి నిర్వాహకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, దాసరి దామోదర్, నలువాల శ్రీకాంత్, బిట్టు, గాదె కార్తీక్, అలిశెట్టి కిషన్, సింగారావు, నడిపి గంగారాం, ఫణిభూషణ్, ప్రసన్న, కట్ట శ్రీరామ్,భగీరథ, తమ్ముడు సాయి, హరీష్, తిరుపురం రాంచందర్, ద్యావన పెల్లి శంకర్, మాధురి, ఆయన్స్, ఆధ్వి తదితరులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.





నూకపెల్లిలో ఉచిత వైద్య శిబిరం 72 మందికి ఉచిత సేవలు.....

జగిత్యాల (మణి సాక్షి(న్యూస్ అక్టోబర్ 14:

సాయి స్వస్థ అర్జెంట్ కేర్ సెంటర్, శ్రీ సత్య సాయి సుజల శ్రావంతి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నూకపెల్లి గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ అవుట్ రీచ్ శిబిరంలో గ్రామానికి చెందిన 72 మంది నిరుపేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ పరీక్షలు, రక్త పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఉషా రాణి లు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని, సాయి స్వస్థ టీమ్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ శిబిరంలో డాక్టర్లు చంద్ర వంశీ, వినయ్, శ్రీకాంత్ వూటూరి , వాసు వూటూరి శ్రీబ పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు. నిర్వాహకులు మాట్లాడుతూ – మా సెంటర్ లో అన్ని సేవలు ఉచితం, నో క్యాష్ కౌంటర్ అనే నినాదంతో పేదలకు సేవ చేస్తున్నామని తెలిపారు



జీవో 134 ఒక కుట్ర.. కక్ష సాధింపే: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

జీవో 134 రాజ్యాంగ విరుద్ధమన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

ఇది కేవలం బీఆర్ఎస్ నేతలే లక్ష్యంగా తెచ్చిన జీవో అని ఆరోపణ

సీఎం రేవంత్, మంత్రి పొంగులేటి భూములపైనా విచారణ జరపాలని డిమాండ్

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 134 రాజ్యాంగ విరుద్ధమని, రాజకీయ కక్ష సాధింపు చర్య అని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా ఆరోపించారు. ఈ అంశంపై అసెంబ్లీలో ఏకపక్షంగా చర్చ జరిగిందని ఆయన విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ జీవో రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ను ఉల్లంఘిస్తోందని, చట్టం ముందు సమానత్వం అనే సూత్రాన్ని ఇది దెబ్బతీస్తోందని ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ ఉత్తర్వుల జాబితాలో కేవలం బీఆర్ఎస్ నాయకుల భూములే ఉన్నాయని, ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన కుట్ర అని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర మంత్రులు ముందే ప్రణాళిక వేసుకుని ఈ జీవోను తీసుకొచ్చారని విమర్శించారు.

సెప్టెంబర్ 7న ఉద్దేశపూర్వకంగానే తమ పార్టీ నేతలను అసెంబ్లీలోకి రాకుండా అడ్డుకున్నారని, చర్చలో పాల్గొనకుండా అసాధారణ రీతిలో సస్పెండ్ చేశారని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు సమస్యలపై మాట్లాడేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమైనా, వారికి అవకాశం ఇవ్వలేదని వాపోయారు.

పరిశీలించే కమిటీ.. రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డితో పాటు ఇతర కాంగ్రెస్ నేతల భూములపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూకు లేఖ రాసినట్లు ప్రవీణ్ కుమార్ తెలిపారు.

నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పుంజనూరు సురేష్....

నారాయణపేట జిల్లా మాగునూరు (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 14

మాగనూరు మండల కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని పుంజనూరు సురేష్ ను ఎన్నుకోవడం జరిగింది, అలాగే ఉపాధ్యక్షులుగా గొల్ల నరేష్, కోశాధికారి బాల్ దాస్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కథలప్ప, గౌరవ అధ్యక్షులుగా సగరం లక్ష్మణ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు నాగేష్, రమేష్ గౌడ్, దండు రాము, రాజు తదితర పాత్రికేయులు పాల్గొన్నారు



కలెక్టర్ సత్యప్రసాద్ ని కలిసిన ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ...

మెట్ పల్లి (మణి సాక్షి) అక్టోబర్ 14

.

:జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు సంబంధించిన వినతులను వివరించారు...ఈ సందర్భంగా మెట్‌పల్లి మండలం చెర్లకొండపూర్ గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో కిచెన్ షెడ్ నిర్మాణం.మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు.కోరుట్ల మండలం సంగెం గ్రామంలో కల్వర్టు నిర్మాణంచేపట్టాలని కోరారు



బతుకమ్మ సంబరాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్...

జగిత్యాల :(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 14:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జగిత్యాల పట్టణంలోని 3వ వార్డులో గాయత్రి మేక్ ఓవర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు -- 2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జ్యోతి మాట్లాడుతూ మన సంస్కృతి.. మన సంప్రదాయం.. మన బతుకమ్మ.. మన ఆత్మీయత.. అనే నినాదంతో నిర్వహించిన ఈ వేడుకలు తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, పూల పండుగ గొప్పతనానికి ప్రతీకగా నిలిచాయి. బతుకమ్మ పండుగ మన తెలంగాణ అస్తిత్వాన్ని, మహిళల ఐక్యతను, ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని చాటిచెబుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ రాగుల ప్రదీప్ కుమార్, సిద్ధి హిందూ యూత్ సభ్యులు మహిళలు, పిల్లలు, భగవత్ బాంధవులందరూ పాల్గొనడం జరిగింది.



అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ను కలిసిన బీజేపీ లేబర్ సెల్ నాయకులు.....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 14:

జగిత్యాల జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సురేందర్ ను భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా, పట్టణ లేబర్ సెల్ (కార్మిక విభాగం) ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై చర్చించారు. నాయకులుఅనంతరం పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారుఈ సందర్భంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు, వారి సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ కట్టా విజయ్ కుమార్, జిల్లా కో-కన్వీనర్ బండారి ప్రభాకర్, జగిత్యాల మండల రైతు కార్మిక సెల్ కన్వీనర్ బండారి గంగారెడ్డి, జాబితాపూర్ గ్రామ కన్వీనర్ గంగాధర్, సంజీవ్, సీనియర్ అసిస్టెంట్ రేఖా మేడం తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గడ్డం రాజును పరామర్శించిన మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్!

- మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన

- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష....

కాజిపేట్ (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 14:

48 డివిజన్ జనరల్ సెక్రెటరీ గడ్డం రాజు ఆరోగ్య పరిస్థితిని మాజీ ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ అడిగి తెలుసుకున్నారు, అనారోగ్య కారణాలతో ప్రస్తుతం స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజు ని దాస్యం వినయ్ భాస్కర్ మంగళవారం పరామర్శించారు హాస్పిటల్ కి వెళ్లి రాజు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడారు రాజు మళ్లీ ప్రజాసేవలోకి రావాలని ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ ఆకాంక్షించారు ఆయన వెంట పలువురు స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు



అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య...

మంచిర్యాల, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 14:

గ్రామపంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం బూదకలాన్ గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీకి నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన స్థల సేకరణపై మండల తహశీల్దార్, అధికారులతో సమీక్షించి స్థల సమస్యను పరిష్కరించారు. గ్రామంలో నిర్మించిన కల్వర్టును, అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పచ్చదనం పెంపొందించడం, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీల పరిధిలో అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో





చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రేణుకుంట్ల మహేందర్, మండల పంచాయతీ అధికారి కృష్ణవేణి, సర్పంచులు దాడి నగేష్, వంగ రాములు, సాగర్ల లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో గంజాయి స్మగ్లింగ్ గుట్టురట్టు

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా గంజాయి పట్టివేత

గీజర్‌లో దాచి తరలిస్తున్న 7.750 కిలోల గంజాయి సీజ్

పట్టుబడ్డ గంజాయి విలువ రూ. 2.71 కోట్లు అని అంచనా

బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుడిని అరెస్ట్ చేసిన డీఆర్ఐ





హైదరాబాద్‌లోని శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు భారీ మొత్తంలో గంజాయిని పట్టుకున్నారు. ఎలక్ట్రిక్ గీజర్‌లో దాచి అక్రమంగా తరలిస్తున్న 7.750 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు రూ. 2.71 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.పక్కా సమాచారం అందుకున్న డీఆర్ఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ అధికారులు, అక్టోబర్ 12న బ్యాంకాక్ నుంచి వచ్చిన విమానంలో ప్రయాణించిన ఓ భారతీయుడిని అడ్డగించారు. అతని చెక్-ఇన్ బ్యాగేజీని తనిఖీ చేయగా, అందులో ఒక ఎలక్ట్రిక్ గీజర్ కనిపించింది. అనుమానంతో దాన్ని తెరిచి చూడగా, లోపల 73 ప్యాకెట్లలో పచ్చని పదార్థం బయటపడింది.నార్కోటిక్ డ్రగ్స్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షించగా, అది గంజాయి అని నిర్ధారణ అయింది. దీంతో అధికారులు వెంటనే సదరు ప్రయాణికుడిని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) యాక్ట్, 1985 ప్రకారం అరెస్ట్ చేశారు. సరుకును మొత్తం సీజ్ చేసి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. అంతర్జాతీయ మార్గాల ద్వారా హైదరాబాద్‌కు అధిక నాణ్యత గల గంజాయి స్మగ్లింగ్‌ను అరికట్టే ప్రయత్నాల్లో భాగంగా ఈ పట్టివేత జరిగిందని అధికారులు తెలిపారు. దర్యాప్తు కొనసాగుతున్నందున నిందితుడి వివరాలను ఇంకా వెల్లడించలేదు.

ఎస్సీ,ఎస్టీ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు :: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జిల్లాలో ఈ ఏడాది 79 అట్రాసిటీ కేసులు నమోదు.బాధితులకు రూ.6.90 కోట్ల పరిహారం చెల్లింపులి

గ్రామస్థాయిలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహణకు చర్యలు తీసుకోవాలి

జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహణ...

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 14:

ఎస్సీ, ఎస్టీల పై అఘాయిత్యాల నిరోధక చట్టం అమలులో భాగంగా బాధితులకు సత్వర న్యాయం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీలపై అఘాయిత్యాల నిరోధక చట్టం (సవరణ)-2015, పౌర హక్కుల పరిరక్షణ చట్టం-1955 అమలుపై జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం మంగళవారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు 79 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 20 కేసులు నిరూపితమయ్యాయని, మిగిలిన కేసులు న్యాయస్థానాల పరిధిలో ఉన్నాయని వివరించారు.అట్రాసిటీ కేసుల్లో బాధితులకు పరిహారం అందించే విషయంలో కలెక్టరేట్ స్థాయిలో ఎలాంటి ప్రతిపాదనలు పెండింగ్‌లో లేవని తెలిపారు. జిల్లాలో మొత్తం రూ.7.60 కోట్ల పరిహారానికి గాను ఇప్పటివరకు రూ.6.90 కోట్లు చెల్లించామని, మిగిలిన రూ.79 లక్షలు ప్రభుత్వ స్థాయిలో పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.ఎస్సీ, ఎస్టీల హక్కుల





పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి నెల గ్రామస్థాయిలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను సకాలంలో పొందేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆలస్యంగా ధ్రువీకరణ పత్రాలు పొందడం వల్ల ఎదురయ్యే సమస్యలను వివరించాలని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న కుల ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులకు సకాలంలో పత్రాలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా చట్ట నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు..కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన బాధితులు ఫిర్యాదుల కోసం పోలీస్ స్టేషన్లకు వచ్చినప్పుడు అధికారులు సానుకూలంగా స్పందించి, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.

దసరా పండుగ సందర్భంగా జిల్లాలోని ప్రతి గ్రామ అభివృద్ధి కమిటీకి కుల వివక్షకు తావులేకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. పండుగ వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలు సమానంగా పాల్గొనేలా చూడాలని, గ్రామాల్లో సామాజిక సామరస్యం, సమానత్వ భావనలను పెంపొందించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతి, బాధితులకు పరిహారం చెల్లింపు, కుల ధ్రువీకరణ పత్రాల జారీ, పౌర హక్కుల పరిరక్షణ తదితర అంశాలపై సమీక్షించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ చట్టాల అమలును పకడ్బందీగా పర్యవేక్షించాలని

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీ-సర్వే

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్....

మంచిర్యాల,(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 14:

భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు భూముల హద్దులను పక్కాగా నిర్ధారించి, భూ రికార్డులలో పారదర్శకత లక్ష్యంగా ప్రభుత్వం రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండలం కోనంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు మండల తహశీల్దార్ మల్లికార్జున్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రీ సర్వే లో భాగంగా జిల్లాలోని ప్రతి మండలంలో తొలి విడతగా 2 గ్రామాలను ఎంపిక చేసి ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాత భూ రికార్డులలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూముల విస్తీర్ణం, హద్దులు, యాజమాన్య వివరాలకు సంబంధించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సందర్భాలలో వాస్తవంగా ఉన్న భూమి కంటే రికార్డులలో ఎక్కువ విస్తీర్ణం నమోదవడం, భూమి ఎక్కువగా ఉన్నప్పటికీ రికార్డులలో తక్కువగా నమోదవడం, భూ ఆక్రమణలు, హద్దుల వివాదాలు, గ్రామాల సరిహద్దులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని. రీ-సర్వే ద్వారా ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో కొలిచి, హద్దులను సాంకేతిక పరికరాల సహాయంతో వాస్తవ విస్తీర్ణాన్ని నిర్ధారించి సంబంధిత రికార్డులు, మ్యాపులను సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల సరిహద్దులలో ప్రభుత్వ భూములు, ఇతర భూముల ఆక్రమణలకు సంబంధించిన సమస్యలను రీ-సర్వే ద్వారా గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రీ-సర్వే నిర్వహించే తేదీకి సంబంధించి భూయజమానులకు ముందుగానే నోటీసులు అందజేయడం జరుగుతుందని, భూముల కొలతలు నిర్వహించే తేదీకి కనీసం వారం రోజుల ముందే సమాచారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నోటీసులో పేర్కొన్న తేదీన భూయజమానులు తప్పనిసరిగా తమ భూముల వద్ద



అందుబాటులో ఉండాలని, వాస్తవ హద్దులను సర్వే సిబ్బందికి చూపించి, రికార్డులలో నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణాన్ని పరిశీలించుకోవాలని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూమికి సంబంధించిన హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలతో మ్యాపులు రూపొందిస్తామని, భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాలు జరిగినప్పుడు సంబంధిత రికార్డులు, మ్యాపుల ఆధారంగా భూమి బదిలీ వివరాలను నమోదు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా భూముల హద్దుల విషయంలో తలెత్తే వివాదాలను తగ్గించడంతో పాటు, భూముల యాజమాన్య వివరాలను స్పష్టంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. భూముల రికార్డుల నిర్వహణ మరింత పారదర్శకంగా మారుతుందని తెలిపారు. భూయజమానుల సహకారం ఉంటే నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేసి, సంబంధిత మ్యాపులను సిద్ధం చేయడంతో పాటు, నిబంధనల ప్రకారం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల జారీకి చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. జిల్లాలోని నెన్నెల మండలంలోని 2 గ్రామాలలో, తాండూరు మండలంలోని రాంపూర్ గ్రామంలో రీ-సర్వే నిర్వహించగా, సుమారు 95 శాతం వరకు సమస్యలు పరిష్కారమయ్యాయని, వారసత్వంగా వచ్చిన భూముల పంపకం, కుటుంబ సభ్యుల మధ్య భూముల వాటాల విషయంలో ఒప్పందాలు లేకపోవడం వంటి కొన్ని సమస్యలు మినహా, అనేక భూ వివాదాలను పరిష్కరించేందుకు రీ-సర్వే దోహదపడిందని తెలిపారు. అంతకుముందు మండల కేంద్రంలో కొనసాగుతున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. గోదావరి పుష్కర ఘాట్ పనులను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేయాలని తెలిపారు. చెన్నూరు మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకం పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని సోమనపల్లి లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

